# అభివృద్ధికే ఓటేయండి


- ప్రతి దళిత కుటుంబానికీ దళితబంధు
- కాంగ్రెస్ మాయమాటలు నమ్మవద్దు
- మానకొండూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ రసమయి బాలకిషన్
- గ్రామాల్లో ఎన్నికల ప్రచారం

శంకరపట్నం, నవంబర్ 26: తెలంగాణ ఉద్యమంలో ఏనాడూ పోరాడని అవకాశవాదుల మాటలు నమ్మవద్దని, ప్రజల గుండె చప్పుడైన బీఆర్ఎస్‌కే ఓటేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి డాక్టర్ రసమయి బాలకిషన్ పిలుపునిచ్చారు. ఆదివారం శంకరపట్నం మండలంలోని కల్వల, కాచాపూర్, గద్దపాక, కేశవపట్నం గ్రామాల్లో ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 50 ఏండ్ల పాలనలో ప్రజల బాగోగులు పట్టించుకోని కాంగ్రెస్ నాయకులు ఇప్పుడు మరోసారి మాయ మాటలతో ప్రజల మధ్యకు వస్తున్నారని విమర్శించారు. ప్రజల మేలు పట్టని కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. ఆ పార్టీ నాయకులు కనీస సంస్కారం లేకుండా మాట్లాడుతున్నారనీ, వారికి ఓట్లు వేస్తే ప్రజలను ఎలా చూస్తారో ఆలోచించాలని ఓటర్లను కోరారు. కవ్వంపల్లి కల్లబొల్లి మాటలను నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. ప్రజల ఆశీస్సులతో తిరిగి మూడోసారి భారీ మెజార్టీతో తాను గెలువబోతున్నట్లు జోస్యం చెప్పారు. గెలిచిన వెంటనే రుణ మాఫీ పూర్తి చేస్తామన్నారు. అలాగే మానకొండూర్ నియోజకవర్గంలోని ప్రతి దళిత కుటుంబానికీ రూ.10 లక్షల సాయం అందిస్తామన్నారు.

## ఎమ్మెల్యేకు బ్రహ్మరథం

ఎమ్మెల్యే ఆయా గ్రామాలకు ప్రచారానికి రాగా ప్రజలు బ్రహ్మరథం పట్టారు. నాయకులు, కార్యకర్తలు గజమాలలు వేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మహిళలు బతుకమ్మలు, కోలాటాలతో ఘన స్వాగతం పలికారు. ఎమ్మెల్యే వెంట జడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు గంట మహిపాల్, సర్పంచులు దాసారపు భద్రయ్య, కోండ్ర రాజయ్య, గోపు విజయ్‌కుమార్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రమేశ్, ఎంపీటీసీల ఫోరం చైర్మన్ పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, ఏఎంసీ వైస్ చైర్మన్ చౌడమల్ల వీరస్వామి, ఎంపీటీసీలు బొజ్జ కవిత, విండో చైర్మన్లు సంజీవరెడ్డి, తిరుపతిరెడ్డి, ఉప సర్పంచులు మల్గరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, గజెల్లి హనుమంతు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖల అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు, మహిళలు పాల్గొన్నారు.


శంకరపట్నం: కల్వల గ్రామంలో ఎమ్మెల్యే రసమయికి బొట్టు పెడుతున్న మహిళ




నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★ రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571
91827 77194

# జోరుగా బీఆర్ఎస్ ప్రచారం

- ఇంటింటికీ తిరిగి పథకాలను వివరించిన నాయకులు, కార్యకర్తలు
- కారుగుర్తుకు ఓటేయాలని ప్రజలకు విజ్ఞప్తి

మానకొండూర్, నవంబర్ 26: మండల కేంద్రంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతున్నది. ఆదివారం సర్పంచ్ రొడ్డ పృథ్వీరాజ్ ఆధ్వర్యంలో గ్రామంలో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, వాటి వల్ల జరిగిన లబ్ధిని ప్రజలకు వివరించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై అవగాహన కల్పిస్తూ మానకొండూర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను అధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థిస్తున్నారు. మరోసారి కారు గుర్తుకు ఓటువేసి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరుతున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ నెల్లి మురళి, వార్డు సభ్యుడు బోడ రాజశేఖర్, నాయకులు పాల్గొన్నారు.

***మానకొండూర్ మండలంలో..***

మానకొండూర్ రూరల్, నవంబర్ 26: మండలంలోని ముంజంపల్లి, వన్నారం, శ్రీనివాస్‌నగర్, వెల్ది, అన్నారం, వేగురుపల్లి, కొండపల్కల పలు గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగింది. ఇందులో భాగంగా నాయకులు, కార్యకర్తలు ఇంటింటికీ వెళ్లారు. కారు గుర్తుకు ఓటు వేసి రసమయి బాలకిషన్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ముంజంపల్లిలో బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేయాలని సర్పంచ్ రామంచ గోపాల్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు నందగిరి మల్లయ్యచారి ఆధ్వర్యంలో ప్రచారాన్ని నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో సర్పంచులు, ఎంపీటీసీలు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నేతలు, మహిళా నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

***గన్నేరువరంలో..***

గన్నేరువరం నవంబర్ 26: మండలంలోని పారువెల్ల, ఖాసీంపేట, గోపాల్‌పూర్, గన్నేరువరం, చీమలకుంటపల్లి, మైలారం, గునుకుల కొండాపూర్ గ్రామాల్లో ఆదివారం బీఆర్ఎస్ అభ్యర్థి ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు మద్దతుగా నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే తెలంగాణ అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని, ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి ముఖ్యమంత్రి నాయకత్వాన్ని బలపరచాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గంప వెంకన్న, నాయకులు, తిరుపతిరెడ్డి, ఆంజనేయులు, చంద్రారెడ్డి, ప్రభాకర్, రాములు, సురేశ్, నూకల తిరుపతి, పరశురాములు, చింటూ తదితరులు పాల్గొన్నారు.


తిమ్మాపూర్ రూరల్: రేణికుంట గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న ఎలుక అనిత తదితరులు


శంకరపట్నం: కొత్తగట్టు గ్రామంలో రసమయి బాలకిషన్‌కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

***శంకరపట్నంలో..***

శంకరపట్నం, నవంబర్ 26: మండలంలోని కొత్తగట్టు, చింతలపల్లి, ఆముదాలపల్లి, ఎరడపల్లి, మొలంగూర్, కల్వల, మక్త, ధర్మారం, అంబాల్‌పూర్, మెట్‌పల్లి, తాడికల్, గద్దపాక, కరీంపేట్, తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ నెల 30న జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో మానకొండూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా డాక్టర్ రసమయి బాలకిషన్‌ను తిరిగి గెలిపించాలని ప్రజలను కోరారు. కాంగ్రెస్ నాయకుల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచుల ఫోరం చైర్మన్ పల్లె సంజీవరెడ్డి, ఎంపీటీసీల ఫోరం చైర్మన్ పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంట మహిపాల్, సర్పంచుల కిషన్‌రావు, మానస, దాసారపు భద్రయ్య, రవి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ఉమ్మెంతల సతీశ్‌రెడ్డి, మాడ రాజిరెడ్డి, నెలవేని మహేశ్, బుద్దార్థి సంపత్, సయ్యద్ అజ్జల్, వావిలాల రాజు, రమేశ్, శ్రీనివాస్, వెంకటేశం, రాజశేఖర్, సంతోష్‌రావు పాల్గొన్నారు.

***రేణికుంటలో..***

తిమ్మాపూర్ రూరల్, నవంబర్26: బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే మహిళలకు సంక్షేమ పథకాలు అందాయని కరీంనగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్‌పర్సన్ ఎలుక అనిత అన్నారు. ఆదివారం మండలంలోని రేణికుంట గ్రామంలో మహిళలతో సమావేశమై ప్రచారం నిర్వహించారు. ప్రస్తుత ప్రభుత్వంలో ఎన్నో పథకాలు సీఎం కేసీఆర్ మహిళల కోసం అందజేశారని, మరోసారి ప్రభుత్వం వస్తే మరిన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతారని తెలిపారు. ఈ నెల 30న జరుగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్‌ను మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, ఉపసర్పంచ్ కుంభం శ్రీనివాస్, నాయకులు బొంగాని రమేశ్, సంటి సురేశ్, దేవేందర్‌రెడ్డి, ప్రశాంత్, మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# నిబద్ధతతోనే 'జ్యోతిష్మతి' విజయం

తిమ్మాపూర్, నవంబర్ 26: ఉపాధ్యాయుల కృషి, నిబద్ధతతోనే జ్యోతిష్మతి విద్యాసంస్థలు విజయవంతంగా ముందంజలో ఉన్నాయని విద్యాసంస్థల చైర్మన్ జువ్వాడి సాగర్‌రావు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని జ్యోతిష్మతి ఇంజినీరింగ్ కళాశాలలో 1995–2003 సంవత్సరం వరకు సీబీఎస్‌ఈ అకాడమీ విద్యాసంస్థల్లో చదివిన విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని కళాశాలలోని శ్రేష్ఠ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన ఆయన మాట్లాడుతూ, విద్యార్థులను క్రమశిక్షణకు మారుపేరుగా తీర్చిదిద్దామన్నారు. చైర్మన్ జువ్వాడి సాగర్ రావు ఆధ్వర్యంలో గురువులను శాలువాతో సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు. పూర్వ విద్యార్థులు విద్యాసంస్థలతో తమకున్న అనుభవాలను గుర్తుచేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పి ఇంతటి వారిని చేసిన గురువులతో పాటు చైర్మన్ సాగర్ రావుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. చైర్మన్‌ను సత్కరించి, జ్ఞాపికను అందజేశారు. కళాశాల సెక్రటరీ జువ్వాడి సుమిత్ సాయి, పాఠశాల సీబీఎస్‌ఈ పాఠశాల పూర్వ ప్రిన్సిపాల్ థామస్, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

మానకొండూర్, నవంబర్ 26: మండల కేంద్రంలోని అంబేద్కర్ సంఘం గ్రామశాఖ ఆధ్వర్యంలో ఆదివారం భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు మోదుంపల్లి బాబు, మల్లికార్జున్, ఆరెపల్లి లక్ష్మీనారాయణ, రొడ్డ అంజయ్య, సురేశ్, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.